


# బదులు చెప్పిన శవం

— ఆర్.శివశంకర్

**ఉబ్బిన శవం వొడ్డుకు కొట్టుకొచ్చింది.**

నదులన్నీ సముద్రంలో చేరినట్లే, చుట్టుపక్కల గ్రామాల్లోని అనాథ శవాలన్నీ సముద్రంలోకి జేరిపోతాయని పెద్ద కులాల వాళ్ల నమ్మకం.

కానీ ఆ విశ్వాసానికి భిన్నంగా శవం వొడ్డుకి జేరింది. అమ్మాయితో అక్కడికి జేరిన పెద్దాయనగారి ముద్దుల కొడుకు వెన్నెట్లో శవాన్ని చూసి వణుకుతూ ఇంటికి పరిగెత్తాడు.

"ఏరా ఎక్కడికెళ్లావురా" తలుపు తీస్తూ.

"అలా ... ఫ్రెండ్ ... దగ్గరకి ... పని మీద ..."

మందువాసన గుప్పుమంది. లోలోపల నవ్వుకొన్నాడు. తను కూడా వయసులో వున్నప్పుడు ఇలాంటి లీలలెన్ని చేశాడో. ఇప్పుడు కూడా అప్పుడప్పుడూ... మగాడన్న తర్వాత వయసులో ఆ మాత్రం ఇది వుండాలి. తనను చూసి భయపడే వణుకుతున్నాడని భ్రమించి కొడుకు విధేయతకి సంతోషించాడు. అందరూ అణిగిమణిగి వుండాలి, ఎలా జీవించినా సరే. అదీ పెద్దాయన' మతం.

"కాలవ వొడ్డున శవం"

"ఏమిట్రా శవమా? వొడ్డుకెలా వొచ్చింది? పక్కూళ్లో మనోళ్లు ఆ ఎదవల్ని నరికిపారేశారు. ఇంతకీ మన వొడ్డుకెలా కొట్టుకొచ్చింది, సముద్రంలోకి పోకుండా."

"శవం బాగా వుబ్బి వుంది నాన్నా. భయమేసింది."

"అసలే ఎదవలు అసయ్యంగా వుంటారు. పైగా నీళ్లలో కొట్టుకొచ్చిన శవం. ఇంకెలా వుంటుంది? నువ్వు బయపడినట్టున్నావ్. పెద్ద పుటక పుట్టినోడికి గుండెదిటవుండాల. సరే. ఆ బీరువాలో విస్కీ వుంది. వొక క్వార్టర్ రేసుకు పడుకో ఇయ్యాల్టికి. అన్ని బయాలూ పోతాయి. ఎళ్లు. కోడలు నీ కోసమే ఎదురు చూస్తోంది."

పెద్దాయన' అక్కడికి వెళ్లేటప్పటికే, ఎలా తెలిసిందో వాళ్ళవాళ్ళంతా శవం చుట్టూ గుమిగూడారు. శవాన్ని మాయం చెయ్యాలన్న పెద్దాయన సంకల్పం దెబ్బతింది.

కాఫీ హోటల్‌లో, కిళ్లీ బడ్డీ దగ్గర, నలుగురు జేరిన చోటల్లా శవం గురించే కబుర్లు.

కోరమాండల్
సిమెంట్స్ లిమిటెడ్ వారి భీమ సిమెంట్

"ఇలా కాలవలో కొట్టుకుపోతుంటే చూస్తూ వూరుకోడమేనా? కాలవలు తవ్వించింది ఇందుకేనా?"

"ఊరుకోకేం చేస్తాంరా పెద్దోళ్లు ఆళ్లు. పోలీసులూ గవర్నమెంటూ అన్నీ ఆళ్ల సేతుల్లో వుంటాయి. ఆళ్ల దగ్గరే మనం కూలిసెయ్యాల."

"మనం తిరగబడాలి"

"అదేంటి బాబూ కొంప మునిగిపోద్ది గట్టిగా మాట్లాడకు"

..............* * *..............

— "కాలవలో శవాలేంటి? కాలవలు పంటల కోసమా? ఇలా మనుషుల్ని మాయం చెయ్యడానికా? మనబోటి చేతకాని వెధవల్నందర్నీ ఆక్షేపిస్తూ ఇవాళ వొడ్డెక్కిందా శవం."

— "ఏం చెయ్యగలం? ప్రభుత్వానికి నీతుండాలి. మనం వుద్యోగస్తులం. నోరెత్తితే పెద్దోళ్లు తంతారు. గుట్టుగా సంసారం చేసుకుంటూ పోవాలి. మనకెందుకీ గొడవలన్నీ. మన కష్టాలేవో మనకున్నాయి."

— "రేపు నిన్ను చంపి కాలవలో విసిరేసినా ప్రభుత్వం నోరెత్తదు."

— "శివుడాజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు. ఐనా వాళ్ళగతి మనకెందుకు పట్టుంది?"

........* * *..............

బడిలో పిల్లల బంద్. "అగ్రవర్ణాల దౌర్జన్యం నశించాలి. దళితులపై దాడులు ఖండించండి."

— "ఈ వెధవలు వేలెడంత లేరు. అగ్రవర్ణాల దౌర్జన్యం నశించాలట. రేపు క్లాసులో నాలుగు తంతా. కూటికి లేని వెధవలు"......

— "అంతా ప్రభుత్వం చూసుకోవాలి. వీళ్లెంత గోల చేస్తే ఏం ప్రయోజనం? క్లాసు లెగ్గొట్టడానికి ప్లాను" మరొక టీచరు.

కాలవలో కొట్టుకొస్తున్న అనాథ శవాల ఆచూకీ తీసి దోషులను శిక్షించాలని, దౌర్జన్యాలను ఆపాలని బందు పాటిస్తున్నారు దళితులు.

— "ఆళ్లి గుడిసేటి ఏసాలెయ్యకుండా వుంటే ఎవరైనా ఏం చేస్తారు? మా చిన్నతనంలో ఈ గొడవలుండేవా? పిచ్చి కుక్కనే ఎవరైనా తరిమి తరిమి చంపుతారు. ఎంత తల పొగరండీ! అగ్రకులాల దౌర్జన్యం నశించాలట."

పెద్దాయన రెచ్చిపోతున్నాడు.

— "మరి మన చిన్నతనంలో ఎలా వుండేది? మనం రోడ్డు మీద వెళ్తుంటే, మైలు దూరం తొలగిపోయేవారు. 'ఏరా కిష్టిగా...' అంటే చేతులు ముడుచుకొని బిక్కు బిక్కుగా 'ఏంది బాబయ్యా. సెలవియ్యండి' అనేవారు. ఇప్పుడు వాళ్లు బంజరు భూములు కావాలంటున్నారు. ఇళ్ల స్థలాలంటున్నారు. రిజర్వేషన్లంటున్నారు" సాంబయ్య మూలిగాడు.

"అసుంటివన్నీ ఆళ్లకైతే మన చేతికొచ్చేదేంది, చిప్ప?" పెద్దాయన

— "మరి ధర్మం తప్పాడనే కదండీ శంబూకుడిని రాముడు చంపేసింది. తప్పుతుందా?" పురాణం చదివే ధర్మయ్య వివరిస్తున్నాడు.

— "మాట్లాడేదేముంది? నా కొడుకుల్ని ఇరగదియ్యాల. ఒకణ్ణి చంపినా మర్డరే, వందమందిని చంపినా మర్డరే. ఊరుకు ఊరు నరికి పారేసి నాల్రోజులు వూరిడిచి పోతే అంతా సద్దుమణుగుద్ది. ఎదవ ప్రభుత్వం, ఎదవ పోలీసులు. మనమే శాంతిభద్రతల్ని కాపాడాల. చంపి కాలవలో ఏసి తిరపతెళ్లి గుండు కొట్టించుకొంటే, అన్ని పాపాలూ పోతయి. మంత్రులూ ముఖ్యమంత్రులూ అక్కడికి పరిగెడ్తున్న దెందుకు మరి."

"కలౌ వెంకటనాయకః"



# ఉబ్బస నివారిణి హైదరాబాద్ చేప మందు



సర్వ ఉబ్బస రోగులకు గత 25 సంవత్సరముల నుండియూ అపారమైన సేవ చేసి రోగుల మన్నన అందుకొనుచున్న ప్రసిద్ధ డాక్టర్ ఎస్.కె. వలీగారు గతంలో వలెనే ఈ సంవత్సరము కూడా మృగశిర ప్రవేశ దినములైన 11-10-91వ తేదీ శుక్రవారం మరియు 12-10-91వ తేదీ శనివారంలలో ఉ. 7 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు ఈ దిగువ కనబరచిన స్థలములలో మందు డాక్టరు గారి ద్వారాను, వారి అసిస్టెంట్ల ద్వారాను ఇవ్వబడును. గాన రోగులు ఈ సదవకాశమును వారి వారి మంచి కొరకు వినియోగించుకొనవలసిందిగా మనవి చేయుచున్నాము.

చేప మందు చికిత్స రుసుము రు. 45-00, అదనపు నాలుగు వారముల చికిత్స రుసుము రు. 45-00 అదనము.

:మందు ఇవ్వబడు స్థలములు:

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. హైదరాబాద్ | : ది రాయల్ హోటల్ (హోటల్ రాజమాత), రైల్వేస్టేషన్ ఎదుట, నాంపల్లి, హైదరాబాద్. | ఫోన్: 241377 | 11. మచిలీపట్నం | : హోటల్ ఆర్.ఆర్.భవన్, బస్టాండ్ ఎదుట, | ఫోన్: 3366 |
| 2. శ్రీకాకుళం | : రాజా లాడ్జింగ్, జి.టి.రోడ్, | ఫోన్: 297 | 12. విజయవాడ | : సప్తగిరి రెస్ట్ హౌస్, పాత బస్‌స్టాండ్ ఎదుట, | ఫోన్: 72528 |
| 3. విజయనగరం | : హోటల్ శ్రీలక్ష్మి, ఎం.జి.రోడ్. | ఫోన్: 3803 | 13. గుంటూరు | : శ్రీ అజంతా లాడ్జి, సరస్వతి పిక్చర్ ప్యాలెస్ ఎదురుగా, | ఫోన్: 21185 |
| 4. విశాఖపట్నం | : హోటల్ ఆనంద్, జగదాంబ బిల్డింగ్, | ఫోన్: 63105 | 14. ఒంగోలు | : హోటల్ పూర్ణిమ, కర్నూలు రోడ్, | ఫోన్: 3366 |
| 5. అనంతపురం | : హోటల్ భీమా లాడ్జి, రైల్వే ఫీడర్ రోడ్, | ఫోన్: 21531 | 15. గుంతకల్లు | : ఉమ లాడ్జి, విజయ బ్యాంక్ ఎదుట, | ఫోన్: 655 |
| 6. వరంగల్ | : హోటల్ శాంతికృష్ణ, హెడ్ పోస్టాఫీసు వెనుక, | ఫోన్: 3505 | 16. నెల్లూరు | : రాఘవ విహార్, ఎ.సి. సుబ్బారెడ్డిగారి బిల్డింగ్ వద్ద, | ఫోన్:6954 |
| 7. ఖమ్మం | : హోటల్ కిన్నెర, బస్‌స్టాండ్ వద్ద | ఫోన్: 8369 | 17. తిరుపతి | : గోకుల లాడ్జి, టి.టి.డి. బస్‌స్టాండ్ ఎదుట, | 133 టి.పి.ఏరియా |
| 8. కాకినాడ | : ద్వారకా లంచ్ హోమ్, మెయిన్ రోడ్ | ఫోన్: 309 | 18. చిత్తూరు | : ఎం.ఎస్.ఆర్.లాడ్జి, హైరోడ్, | ఫోన్: 2492 |
| 9. రాజమండ్రి | : శాంతినివాస్, మెయిన్ రోడ్, | ఫోన్: 5388 | 19. కడప | : ద్వారకా లాడ్జి, ఏడు రోడ్ల వద్ద | ఫోన్: 3578 |
| 10. ఏలూరు | : వసంతమహల్, జి.ఎన్.టి.రోడ్, | ఫోన్: 1080 | 20. కర్నూలు | : చంద్రాలాడ్జి, పార్కు రోడ్, | ఫోన్: 20739 |

గమనిక: డాక్టర్ వలీ గారిని సంప్రదించదలచినవారు గుంటూరు సెంటర్ నందు కలువవచ్చు.

డాక్టర్ వలీగారి కుమారుడు డాక్టర్ ఎస్.ఎం.డి.షఫీ ఎం.ఎ., బి.ఎ.ఎం.ఎస్., ఎం.డి., గారిని హైదరాబాద్ సెంటర్ నందు కలువవచ్చు.

15-10-91 నుండి 18-10-91 వరకు బెంగుళూరు: హోటల్ నటరాజ, రూం.నెం. 4, సిటీ మార్కెట్ పశ్చిమ గేటువద్ద, పోలీస్ స్టేషన్, ఫోన్: 73131 & 73132 17-10-91 మరియు 18-10-91 మైసూరు: నేషనల్ లాడ్జి, ధన్వంతరి రోడ్.

డాక్టర్. ఎస్.కె. వలీ (రిజిష్టర్డు నెం: 413), డాక్టర్. ఎస్.ఎం.డి. షఫీ M.A., BAMS & M.D., ఆస్త్మా స్పెషలిస్టు, s/o. ఎస్.కె. వలీ.

ఫోన్: 41, పోరుమామిళ్ళ (పోస్టు), కడప జిల్లా (ఆంధ్రప్రదేశ్) పిన్: 516 193

ARUNA



పుష్కరాల సందర్భంగా చేసిన ప్రజాసేవకుగాను ఆంధ్రప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ కె.ఎస్.ఆర్. మూర్తి నుంచి జ్ఞాపికను అందుకుంటున్న ఆంధ్రప్రదేశ్ జెసీరెట్స్ చైర్ పర్సన్ శ్రీమతి కొల్లేపల్లి రత్నావతి

ఇంతలో విలేకరి వచ్చాడక్కడికి. . . ."

— "రా. ఏంది ఇశేషం? ముందు మందు పుచ్చుకో. కొత్త కంపెనీ మందు, కిక్కెక్కి బుర్ర బాగా పనిచేస్తుంది."

— "అది సరే లెండి. ఆ శవం సంగతి ....."

— "ఎప్పుడూ మీకిదే గోల. వేడి వేడి వార్తల కోసం రాబందుల్లా కాసుక్కూచుంటారు."

— "మా వృత్తే అది కదండీ."

— "నిజమే. కాని మీకు సాయం కావాలా? వద్దా?"

— "ఎంత మాటండీ. మీలాంటి పెద్దల సాయం లేకుంటే మేమేం చెయ్యగలం?"

— "ఐతే ముందు మందు తాగు", విలేకరి గ్లాసు ఖాళీ చేసి చిల్లీ చికెన్‌లో స్పూన్ గుచ్చాడు. రెడ్డి గంభీరంగా అన్నాడు. "నువ్వా శవాన్ని చూడలేదింకా. నీకా సంగతి అసలే తెలీదు."

"ఊరంతా తెలిసిపోయింది కదా పెద్దాయన గారూ."

— "ఐనా నీకు తెలీదు. నోర్మూస్కో. అసలీ శవాల జాతర జరిగిన వూర్లోనే 100 మంది పోలీసులున్నారు. ఐనా రెండు రోజుల దాకా నోరు మెదిపారా? నువ్వెంత, నీ బతుకెంత?"

— "పత్రికా రంగం, దాని స్వేచ్ఛ ఈ సంగతులన్నీ మీకు తెలుసు కదా సార్. మీరు మాకు కాస్తంత గౌరవం ఇస్తే ఏం పోయింది?"

— "దాందేముంది? కావలసినంత గౌరవం ఇంకో క్వార్టరు ఆ గ్లాసులో పొయ్యరా రంగన్నా.

— "మిగిలిన పత్రికల వాళ్లు ఈ వార్త కవర్ చేస్తారేమో సార్."

— "అన్ని పత్రికలూ మనయే. మన దగ్గర మందు తాగకుండా వార్త రాసే మొనగాడింకా పుట్టలేదు. "

షాక్ తిని భయంగా చూశాడు విలేకరి.

"దీనికే గుండె బేజారైతే నువ్వెన్నాళ్లు డ్యూటీ చేస్తావయ్యా! మందు మింగినట్లే నిజాల్ని మింగెయ్యాల. సరే. గాంధీ మాత్మడేమన్నాడు?... ఆడది అర్ధరాత్రి రోడ్డు మీద ......"

కొటేషన్ పూర్తి చేశాడు విలేకరి.

— "మరి పెద్దోళ్ల అమ్మాయిలకే దిక్కులేకుండా పోయింది. సీత మ్మోరి చెయ్యట్టుకున్న రావణుడికేగతి పట్టింది?"

— "ఈ సంగతి మాకింతవరకు తెలిదే! ఏ పత్రికలోనూ రాలేదే."

— "ఇప్పుడు నే చెప్తున్నా కదా. రేపు పెద్ద చ్ఛరాలతో రాయి".

* * *

ఆరు నెలలు గడిచాయి. 'కొంప మునిగిందండోయ్' అంటూ పరుగు పరుగున వచ్చాడు రాఘవయ్య. మొహమంతా చెమట. వణుకుతున్నాడు.

"ఏమైంది?"

"కాలవ వొడ్డున శవం"

"అంతేనా?" అన్నాడు పెద్దాయన

— "అది కాదు శవం కొట్టుకొచ్చి అరగంటైంది. అప్పుడే అక్కడ పోలీసులు, డిఎస్పి, డిఐజి, మంత్రి అందరూ ....

— "ఆ ... కొంప మునిగింది. అంతమంది పెద్దోళ్లు మూగారంటే మనోడే అయ్యుంటాడు" పెద్దాయనవెంటనే లేచాడు. గాబరాగా.

అప్పటి నుంచి పెద్దాయనకి కునుకు లేదు. కలలో బంగాళాఖాతం. కెవ్వుమని అరుస్తూ లేచేవాడు. నీళ్లని చూస్తే భయం ... వ్యవసాయ పనిముట్లంటే భయం. ఓ కేసారి భార్యతో అన్నాడు

— "వియ్యంకుణ్ణి కాలవలో నరికిపారేశారు. ఈ పోలీసు నాయాళ్లేం చేస్తున్నారు? ఉడతలు పట్టే నాయాళ్లు. గవర్నమెంటేం చేస్తోంది? ఈళ్లందరికీ ఇంతింత జీతాలెందుకు? ఎన్నికలకి డబ్బు, సారా పేకెట్లు, బాంబులు మనమే సరఫరా చేసి ఇంత పెజాసేవ చేస్తే. ఎదవ నాకొడుకులు పదవుల్లో కొచ్చి ఏం చేస్తున్నారు? శాంతిబద్రతలేమై పోనాయి? రేపు నన్ను కూడా నరికి కాలవలో యిసిరేస్తే బంగాళాఖాతమే."

— "భయపడకండి. దేవుడున్నాడు"

— "ఛీ నోర్మూయ్యవే ముండా! అంత పెద్ద గుడి కట్టించాను. ఏం లాభం? మనోళ్లు సీట్లో వుండీ ఏం చెయ్యలేక పోతున్నారు. ఎందరో వీరులు పుట్టిన దేశం మంది. ఛీ పిరికి నాయాళ్లు."

— "నమస్కారం బాబయ్యా. మీ వియ్యంకుడు పోనారట కదండీ. దేవుడండీ. కడుపు తరుక్కుపోనాదండీ."

పెద్దాయన వణికిపోతున్నాడు, కండలు తిరిగిన రంగన్నను చూసి. "నన్ను చంపద్దురా. అయ్యో అయ్యో ... ఆ కొడవలి ఇసిరెయ్‌రా. లెంప లేసుకొంటా. నన్ను చంపద్దురా ...."

పెద్దాయన్ని పిచ్చాసుపత్రిలో చేర్చారు. 'బంగాళాఖాతం, శవాలు, నన్ను చంపద్దు. కొడవళ్లు గొడ్డళ్లు ...' పిచ్చి పిచ్చిగా అరుస్తూ ఏడుస్తూ నరకంలో జీవిస్తున్నాడు. ◆

కోరమాండల్
సిమెంట్స్ లిమిటెడ్ వారి భీమ సిమెంట్